www.vishalabharati.com
epaper:vishalabharati.com

విశాల భారతి

గురువారం,13, 06, 2024
హైదరాబాద్

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 సంచిక: 240

కొత్త మంత్రులు

- 24 మందితో కేబినెట్
- జనసేనకు మూడు..
- బీజేపీకి ఒకటి
- 17 మంది కొత్త వారికి అవకాశం

2

చంద్రబాబు అన నేను..

ఎమోషనల్ అయిన టీడీపీ అధినేత

- నాలుగోసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణం
- హాజరైన మోడీ సహా అతిరథ మహారథులు
- పలువురు మంత్రులు కూడా..
- స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన రజనీకాంత్, చిరంజీవి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. నాలుగోసారి ఏపీ సీఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో, జేపీ నడ్డా, ఇతర రాజకీయ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీకాంత్, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అతిరథ మహారథులు కదలివచ్చిన వేళ ప్రమాణస్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

- విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :

టెట్ ఫలితాలు.. విడుదల

- పేపర్ 1లో 67.13 శాతం మంది అర్హత
- పేపర్ 2లో 34.18 శాతం

విశాలభారతి, స్టేట్ బ్యూరో : టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఈ రిజల్ట్స్ ను రిలీజ్ చేశారు. టెట్ కు మొత్తం 2,86,381 మంది ధరఖాస్తు చేసుకున్నారు. కాగా పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరుకాగా.. 57,725 అభ్యర్థులు అర్హత సాధించారు. ఇది 67.13 శాతంగా ఉంది. పేపర్-2 పరీక్షకు 1,50,491 అభ్యర్థులు హాజరుకాగా.. 51,443 అభ్యర్థులు అర్హత సాధించారు. ఇది 34.18 శాతంగా నమోదైంది. కాగా పేపర్ 2లో గణితం, విజ్ఞాన శాస్త్రం పరీక్షకు 79,138 మంది హాజరవ్వగా 29,601 మంది అర్హత

...మిగతా 2 లో

25 వేల టీచరు పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

3

- మాజీ మంత్రి హరీశ్‌రావు

పడవ బోల్తా ...

3

- 80 మందికి పైగా మృతి

అరుణాచల్ సీఎంగా పెమా ఖండూ

- మూడోసారి ముఖ్యమంత్రిగా ఎన్నిక

2

నేడు కిషన్ రెడ్డి, బండి బాధ్యతల స్వీకరణ

- శాస్త్రి భవన్ ఏ బ్లాక్ లో కిషన్ రెడ్డి
- నార్త్ బ్లాక్ లో 'బీఎస్‌కే'

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులను కట్టబెట్టింది. కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డితో పాటు బండి సంజయ్ ని నియమించింది. కాగా వారికి అప్పగించిన శాఖల బాధ్యతలను గురువారం స్వీకరించనున్నారు. కేంద్ర ప్రభుత్వం కిషన్ రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి బాధ్యతలను అప్పగించింది. కాగా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. గురువారం ఉదయం 9.45 గంటలకు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన శ్రద్ధాంజలి ఘటిస్తారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించనున్నారు. తర్వాత గురుద్వారా బంగ్లాసాహిబ్‌ను సందర్శించనున్నారు. అక్కడినుంచి శాస్త్రి భవన్ ఏ-బ్లాక్‌లో ఉన్న బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు.

అత్యంత నిరాడంబరంగా బాధ్యతలు తీసుకోనున్న బీఎస్‌కే

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ గురువారం బాధ్యతలు

....మిగతా 2 లో

21,19,439 మందికి.. యూనిఫాం

- టెస్కో ఎండీకి విద్యాశాఖ ఇండెంట్
- విద్యార్థులకు అందుబాటులో ఒక జత యూనిఫాం
- తొలిరోజు 11,65,995 విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ
- 10,09,464 మంది విద్యార్థులకు వర్క్ బుక్స్

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఈసారి ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 21,19,439 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. అందులో భాగంగా ఈసారి రెండు జతల దుస్తులకు అవసరమైన క్లాత్‌ను సరఫరా చేయాలని కోరుతూ విద్యాశాఖ.., టెస్కో ఎండీకి ఇండెంట్ పెట్టింది. కాగా ఇప్పటికే ఒక జతకు సరిపడే క్లాత్ టెస్కో సరఫరా చేసింది. అన్ని ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, మైనారిటీ సొసైటీ, కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ ఈ యూనిఫాంను అందించనుంది. యూనిఫాం కుట్టే బాధ్యతలను ఈసారి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. దీంతో దాదాపు 30 వేల మహిళా సంఘాలకు ఉపాధి లభించినట్లయింది. పాఠశాలలు పున:ప్రారంభమైన బుధవారం రోజున 21,19,439 మంది విద్యార్థులకు ఒక జత యూనిఫాం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నెలాఖరులోగా రెండో జత కూడా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టింది. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే

....మిగతా 2 లో

రైతుకు 'భరోసా' ఉన్నట్లా? లేనట్లా

- ప్రభుత్వ పథకాల అమలు 'ఓ స్ట్రీ రేపురా' లా ఉంది
- రూ.15 వేల రైతు భరోసా అన్న సీఎం హామీ నీటి మీది రాతలేనా
- రైతుభరోసాకు దిక్కు లేదు.
- కౌలు రైతుల ఊసేలేదు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

ఈ వానాకాలం నుండి రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.7500 పథకం అమలు చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుకు 'భరోసా' ఉన్నట్లా? లేనట్లా? అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ప్రచారం మీద ఉన్న సోయి విధి, విధానాల రూపకల్పన మీద ఉండదా? అని ప్రశ్నించారు. ఏడు నెలల నుండి ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదా? ఏ పథకం గురించి అడిగినా ముఖ్యమంత్రి, మంత్రులు.. దెయ్యానికి భయపడి వెనకటికి గోడల మీద 'ఓ స్ట్రీ రేపురా' అని రాసి ఉండే కథను వినిపిస్తున్నారు. డిసెంబరు 9న రూ.15 వేల రైతు భరోసా అన్న

....మిగతా 2 లో

ఆ భూమి.. మల్లారెడ్డిది కాదు

- సుచిత్ర పరిధిలోని సర్వే నంబర్ 82 భూమిపై గతంలో వివాదం
- ఎంక్వైరీ చేసిన రెవెన్యూ అధికారులు
- భూమిని కబ్జా చేసినట్టు ఫిర్యాదు

3

చంద్రబాబు అనే నేను..

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. నాలుగోసారి ఏపీ సీఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో, జేపీ నడ్డా, ఇతర రాజకీయ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజనీ కాంత్, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అతి రథ మహారథులు కదలివచ్చిన వేళ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

ప్రమాణ స్వీకారం తర్వాత చంద్రబాబు ఎమోషన్

నాల్గోసారి ప్రమాణం చేసిన చంద్రబాబు మొహంలో భావోద్వేగాలు స్పష్టంగా కనిపించాయి. ప్రమాణం చేసిన తర్వాత నేరుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వచ్చారు. అక్కడ ఆయన చంద్రబాబు అభినందిస్తూ పూలబొకేను అందించారు. అనంతరం చంద్రబాబు ఆయన్ని కౌగిలించు కొని ఎమోషన్ అయ్యారు. అక్కడి నుంచి నేరుగా వీఐపీ గ్యాలరీ వైపుగా వెళ్లి అక్కడ కూర్చొని ఉన్న అమిత్‌షా, వెంకయ్య, జేపీ నడ్డా, ఇతర ప్రముఖులకు అభివాదం చేశారు.

సవాళ్లే విజయానికి మెట్లుగా...

1975లో చంద్రబాబు రాజకీయం జీవితం ప్రారంభమైంది. అంతకంటే ముందే యూనివర్శిటీ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నప్పటికీ ఆయనకు తొలిసారి 1975లోనే గుర్తింపు ఉన్న పదవి వచ్చింది. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేరీర్ స్టార్ చేశారు. అక్కడు ఐదేళ్లలోనే చంద్రగిరి ప్రజల మనసులు నెగ్గిన చంద్రబాబు 1978లో మొదటిసారిగా ఎమ్మెల్యే అయ్యారు. అక్కడకు రెండేళ్లకే 1980లో అంజయ్య కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు భుజానకెత్తుకున్నారు. అయితే ఎన్టీఆర్ పార్టీ ప్రభంజనంలో 1983లో ఆయన చంద్రగిరి నుంచి ఓటమిపాలయ్యారు. అక్కడకు కొన్ని రోజులకే టీడీపీలో చేరి అక్కడ కూడా చాలా యాక్టివ్‌గా పని చేశారు. దీంతో ఆయన పనితీరును మెచ్చిన ఎన్టీఆర్ 1986లో టీడీపీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

1989లో కుప్పం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కుప్పం నుంచి గెలుస్తూ వస్తున్నారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో 1995లో టీడీపీని హస్తగతం చేసుకున్నారు. అధికార మార్పిడిలో రాష్ట్ర సీఎంగా తొలిసారిగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే కేంద్రంలో కూడా కీలకమైన వ్యక్తిగా మారరు. 1999లో కూడా రెండోసారి సీఎంగా ఎన్నికయ్యారు. 2004 నుంచి వరుసుగా రెండుసార్లు ఓడిపోయారు. రాష్ట్రవిభజన తర్వాత 2014లో మళ్లీ సీఎంగా ఎన్నికయ్యారు. 2019లో ప్రజల తిరస్కరణగురై అనేక ఇబ్బందులు పడ్డారు. మరోసారి పొత్తుగా ఏర్పడి ఈసారి నాల్గోసారి సీఎంగా ప్రమాణం చేశారు.

పవన్ అనే నేను..

చంద్రబాబుతో పాటు జనసేనాని పవన్ కల్యాణ్, నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, నారాయణతో పాటు ఇతర మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. పవన్ కల్యాణ్, లోకేశ్ ప్రమాణ స్వీకారం సమయంలో సభ మొత్తం మార్మోగింది. 'కొణిదెల్ పవన్ కల్యాణ్ అనే నేను..' అని అనగానే అభిమానుల కేరింతలు, ఉత్సాహంతో సభలో సందడి నెలకొంది.

కొత్త మంత్రులు

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ : ఏపీలో 24 మందితో కొత్త మంత్రివర్గం కొలువుదీరింది. చంద్రబాబు నాలుగోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు హాజరయ్యారు.

17 మంది కొత్త వారికి చోటు

మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది.

ప్రమాణ స్వీకారం చేసింది వీరే..

1. పవన్ కల్యాణ్ (జనసేన)
2. నారా లోకేశ్ (టీడీపీ)
3. అచ్చెన్నాయుడు (టీడీపీ)
4. కొల్లు రవీంద్ర (టీడీపీ)
5. నాదెండ్ల మనోహర్ (జనసేన)
6. పి. నారాయణ (టీడీపీ)
7. వంగలపూడి అనిత (టీడీపీ)
8. సత్యకుమార్ యాదవ్ (బీజేపీ)
9. నిమ్మల రామానాయుడు (టీడీపీ)
10. ఎన్.ఎమ్.డి ఫరూక్ (టీడీపీ)
11. ఆనం రామనారాయణరెడ్డి (టీడీపీ)
12. పయ్యావుల కేశవ్ (టీడీపీ)
13. అనగాని సత్యప్రసాద్ (టీడీపీ)
14. కొలుసు పార్థసారథి (టీడీపీ)
15. డోలా బాలవీరాంజనేయస్వామి (టీడీపీ)
16. గొట్టిపాటి రవి (టీడీపీ)
17. కందుల దుర్గేశ్ (జనసేన)
18. గుమ్మిడి సంధ్యారాణి (టీడీపీ)
19. బీసీ జనార్దన్‌రెడ్డి (టీడీపీ)
20. టీజీ భరత్ (టీడీపీ)
21. ఎస్.సవిత (టీడీపీ)
22. వాసంశెట్టి సుభాష్ (టీడీపీ)
23. కొండపల్లి శ్రీనివాస్ (టీడీపీ)
24. మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (టీడీపీ)

నేడు కిషన్ రెడ్డి, బండి బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి :

తీసుకోనున్నారు. అయితే అత్యంత నిరాడంబరంగా ఈ కార్యక్రమం కొనసాగనుంది. గురువారం ఉదయం 10.35 గంటలకు నార్త్ బ్లాక్ లోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో బండి సంజయ్ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. పదవీ బాధ్యతల కార్యక్రమానికి జగద్గురు శంకరాచార్య, హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ హాజరై సంజయ్ కి ఆశీస్సులు అందించనున్నారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా ఒంటరిగా బండి సంజయ్ ఛార్జ్ తీసుకోనున్నట్లు ఆయన వర్గీయులు స్పష్టంచేశారు. నాయకులు, కార్యకర్తలు దీనికి సహకరించాలని బండి కోరారు. ఇదిలా ఉండగా కేంద్ర కేబినెట్ మంత్రిగా బొగ్గు, గనుల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించుతున్న కిషన్ రెడ్డికి సంజయ్ అభినందనలు తెలిపారు. బొగ్గు, గనుల శాఖ ద్వారా రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందిస్తారని, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి సింగరేణి బొగ్గు గనులపై పూర్తి అవగాహన ఉన్న కిషన్ రెడ్డి అని, ఆ సంస్థ పురోభివృద్ధికి, సింగరేణి కార్మికులకు మరింత మేలు చేస్తారని ఆకాంక్షించారు.

అరుణాచల్ సీఎంగా పెమా ఖండూ

విశాలభారతి,నేషనల్ బ్యూరో : అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టనున్నారు పెమా ఖండూ. ఈ మేరకు బుధవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో ఆయన్ను తమ నేతగా మరోసారి ఎన్నుకున్నారు ఎమ్మెల్యేలు. ఈ భేటీకి కేంద్ర పర్యవేక్షకులుగా రవిశంకర్ ప్రసాద్, తరుణ్ ఛుగ్ హాజరయ్యారు. కాగా గురువారం ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు పెమా ఖండూ. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 46 స్థానాల్లో విజయం సాధించింది. నేనషల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీఈపీ) ఐదు స్థానాల్లో గెలుపొందింది. ఎన్సీపీ మూడు, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ (పీపీఏ) రెండు, కాంగ్రెస్ ఒక స్థానంలో, స్వతంత్ర అభ్యర్థులు మూడు స్థానాలను కైవసం చేసుకున్నాయి. మొత్తం 60 స్థానాల్లో ఎన్నికలకు ముందే 10 స్థానాల్లో బీజేపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. వారిలో అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ ఉన్నారు.

రైతుకు 'భరోసా' ఉన్నట్లా? లేనట్లా

మొదటిపేజీ తరువాయి :

ముఖ్యమంత్రి హామీలు నీటి మీది రాతలే అని తేలిపోయింది అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు రైతుభరోసాకు విధి, విధానాలు, ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలి అని మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఎందుకు రైతుభరోసాను పరిమితం చేస్తామని, సమీక్ష చేస్తామని చెప్పలేదు..? అని అడిగారు. రైతుభరోసాకు దిక్కు లేదు. కౌలు రైతుల ఊసేలేదు. రైతు కూలీల గురించి పట్టించుకున్న నాథుడు లేడు. వరికి రూ.500 బోనస్ వట్టి బోగస్ అని తేలిపోయింది. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే రైతుభరోసాను 5 ఎకరాలకో, 10 ఎకరాలకో పరిమితం చేస్తామని విధాన ప్రకటన చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

కేవలం కాలయాపన కోసమే శాసనసభ సమావేశాలు అంటూ ఊదరగొడుతున్నది. ప్రభుత్వానికి ఇచ్చే చిత్తశుద్ధి ఉంటే వెంటనే క్యాబినెట్ భేటీ ఏర్పాటు చేసి రైతుభరోసాపై తీర్మానం చేయాలి. రైతుభీమా ఉంచుతారా..? ఎత్తేస్తారా..? తేల్చిచెప్పాలి. రైతు కూలీలకు రూ.12000, కౌలు రైతులకు రూ.15000 ఇవ్వడంపై స్పష్టతనివ్వాలి. అబద్ధపు హామీలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర రైతాంగాన్ని నిలువునా ముంచుతున్నది. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

టెట్ ఫలితాలు రిలీజ్

మొదటిపేజీ తరువాయి :

సాధించారు. సాంఘీకశాస్త్రం పరీక్షకు 71,353 మంది హాజరవ్వగా 21,842 మంది అర్హత సాధించారు. టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది మార్చి 15న వచ్చింది. కాగా మే 20 నుంచి జూన్ 2 వరకు పరీక్షలు నిర్వహించారు. కేవలం 10 రోజుల్లేనే విద్యాశాఖ అధికారులు ఫలితాలు రిలీజ్ చేశారు. కాగా ఫలితాలను %ష్ట్రజూం://ంఎష్ట్రశీశీశ్రీవ.ఎబ్.వశ్రీఖఅస్ఖుఖు.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో చెక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. పేపర్ 1 ను ఏడు సెషన్లలో 8 భాషల్లో నిర్వహించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ, బెంగాలీ భాషల్లో నిర్వహించారు. పేపర్ 2ను 13 సెషన్లలో 7 భాషల్లో నిర్వహించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, సంస్కృతం భాషల్లో నిర్వహించారు.

21,19,439 మందికి యూనిఫాం

మొదటిపేజీ తరువాయి :

విద్యార్థుల కోసం 1,11,97,976 నోట్‌పుస్తకాలకు ఇండెంట్ ఉంచారు. వీరిలో తొలిరోజున 11,65,995 విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు పంపిణీకి అందుబాటులో ఉంచారు. 2024-25 సంవత్సరానికి 25,80,291 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది. కాగా వారికి మొత్తం 1,50,17,812 పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తారు. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను కూడా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. తొలి రోజున 10,09,464 మంది విద్యార్థులు వర్క్ బుక్స్ అందుకునేలా విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే సరఫరా అయినట్లు అధికారులు స్పష్టంచేశారు. ప్రైవేట్ మోజు నుంచి బయటపడేలా పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు విద్యాశాఖ బడిబాటలో భాగంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. సర్కారు పాఠశాలల్లో విద్యార్థుల ప్రారంభించిన రోజునే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను సైతం పంపిణీ చేసింది.

తమిళిసై పై... అమిత్ షా సీరియస్

- చంద్రబాబు ప్రమాణ స్వీకారం వేళ వీడియో వైరల్
- అన్నామలైతో గొడవ గురించే వార్నింగ్ ఇచ్చినట్టు గుసగుసలు
- తమిళనాడు నేతతో ఇలాగేనా మాట్లాడేది?
- వీడియోపై డీఎంకే రియాక్షన్

విశాలభారతి,స్టేట్ బ్యూరో : చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా ఓ ఆసక్తి కర సంఘటన చోటు చేసుకున్నది. ఇదే కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మీద అమిత్ షా సిరియస్ ఉన్న వీడియో వైరల్‌గా మారింది. ప్రమాణస్వీకార కార్యక్రమానికి అతిథిగా వచ్చిన తమిళిసై.. వేదికపై కూర్చున్న నేతలను పలకరిస్తూ ముందుకువెళ్లారు. అక్కడే ఉన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, అమిత్ షాను ఆమె పలకరించారు. ఆ తర్వాత ఆమె అక్కడినుంచి ముందుకువెళ్తుంటే.. అమిత్ షా ఆమెను వెనక్కి పిలిచారు. తర్వాత వారిద్దరి మధ్య సంభాషణ జరిగింది. అది కాస్త సీరియస్‌గానే ఉన్నట్లు కనిపించింది. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దానిపై నెటిజన్లు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తంచేశారు. భాజపా తమిళనాడు విభాగంలో నేతల మధ్య అంతర్గత విభేదాల గురించే ఆ చర్చ అని కొందరు కామెంట్ చేశారు. ఈ వీడియోపై తమిళనాడు అధికార పార్టీ డీఎంకే స్పందించింది. "తమిళనాడుకు చెందిన ఒక ప్రముఖ నాయకురాలిని ఇలా బహిరంగంగా మందలించడం తగునా? ఇది అందరు చూస్తారని తెలుసుకోవాలి. ఇది తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని విమర్శించింది. లోక్‌సభ ఎన్నికల అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై, తమిళిసై మధ్య విబేధాలు తలెత్తాయని వార్తలు వచ్చాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో రాష్ట్ర నాయకత్వంపై ఆమె తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఇది రెండు వర్గాల మద్దతుదారుల మధ్య ఆన్‌లైన్ వేదికగా మాటల యుద్ధానికి దారితీసింది. ఈ ఎన్నికల్లో అక్కడ కమలం పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. అన్నామలై వ్యవహారశైలి కారణంగా అన్నాడీఎంకే, భాజపాల మధ్య పొత్తు వీగిపోయిందని, అది భారీ ఓటమికి దారితీసిందనే విమర్శా ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ వీడియో వెలుగులోకి వచ్చింది. దీనిపై తమిళిసై నుంచి స్పందన రావాల్సిఉంది.

పడవ బోల్తా

విశాలభారతి,వెబ్ డెస్క్ : కాంగోలో ఓ పడవ బోల్తా పడిన ఘటనలో 80మందికి పైగా ప్రయాణికులు మరణించారు. రాజధాని కిన్షాకు సమీపంలోని ఓ నదిలో పడవ బోల్తా పడినట్లు అధ్యక్షుడు ఫెలిక్స్ షిసెక్డి వెల్లడించారు. ప్రమాద సమయంలో పడవలో సుమారు 270 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు చెప్పారు. ఇంజిన్ ఫెయిల్యూర్ కావడం వల్లే పడవ మునిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఇందులో 185 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, మరో 80 మందికి పైగా మరణించారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద పడవ ప్రమాదమని తెలిపారు.మంగళవారం యెమెన్ తీరంలో వలసదారుల పడవ మునిగిపోయిన ప్రమాదంలో 49మంది దుర్మరణం పాలయ్యారు. మరో 140మంది గల్లంతయ్యారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్లడించింది. సోమాలియా, ఇథియోపియాలకు చెందిన 260మందితో ఉత్తర సోమాలియా తీరం నుంచి బయలుదేరిన పడవ సోమవారం యెమెన్ దక్షిణ తీరంలో మునిగిపోయిందని పేర్కొంది.

ఆ భూమి మల్లారెడ్డిది కాదు

విశాలభారతి,స్టేట్ బ్యూరో : బీఆర్ఎస్ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరుకు బుధవారం హైకోర్టుకు రెవెన్యూ అధికారులు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ ను పంపించారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సర్వే చేపట్టిన రెవిన్యూ అధికారులు.. ఆ భూమిని మల్లారెడ్డి కబ్జా చేసినట్లు తేల్చారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న రెండున్నరెకరాల భూమి తమదేనని మల్లారెడ్డి అంటున్నారు. అయితే అందులో 1.11 ఎకరాలు తమదేనని, తలా 400 గజాలు కొన్నామని, కోర్టు తీర్పు తమకే అనుకూలంగా వచ్చిందని పదిహేను మంది వ్యక్తులు ఫెన్సింగ్ వేసుకున్నారు. ఈ ఫెన్సింగ్‌ను మల్లారెడ్డి తన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో వచ్చి మే 19వ తేదీన తొలగించారు. ఈ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో పోలీసులు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలకు సూచించారు. కానీ మల్లారెడ్డి కేసులు పెట్టుకుంటే పెట్టుకోవాలని తన స్థలాన్ని కాపాకుంటానని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూ వివాదంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కూడా ఉన్నారు. భూమి తమదే అంటున్న పదిహేను మందిలో ఆయన కూడా ఒకరు. గతంలోనే సర్వే కోసం ఎన్నిసార్లు రమ్మని చెప్పినా మల్లారెడ్డి రాలేదని.. తనకు సర్వే అవసరంలేదని చెప్పారని ఆయన ఆరోపించారు. 82/%వ% సర్వే నెంబర్‌లో ల్యాండ్‌పై ఇంజెక్షన్ అర్డర్ వేసినా దానికి కౌంటర్ వేయలేదు. అధికారంలో ఉన్న సమయంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కూడా ల్యాండ్ వివాదం సెటిల్ చేసుకోమని చెప్పినా. కేటీఆర్ మాటలను కూడా మల్లారెడ్డి పెడచెవిన పెట్టారని ఆరోపించారు. తమ వద్ద భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని మల్లారెడ్డి అన్నారు . ఈ వివాదం తర్వాత ప్రభుత్వం ఆ స్థలంలో సర్వే చేయించింది. మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిల సమక్షంలోనే సర్వే చేశారు. ఇప్పుడు ఆ సర్వే నివేదిక ను పోలీసులకు పంపారు. భూమి మల్లారెడ్డిది కాదని తేల్చడంతో ఇప్పుడు ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

25 వేల టీచరు పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

- పాఠశాలలో మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

విశాలభారతి,స్టేట్ బ్యూరో : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. డీఎస్సీ ద్వారా 25 వేల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ కేవలం 11 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్‌ను హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 'మనఊరు- మనబడి' కార్యక్రమాన్ని కొనసాగించి ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని హరీశ్‌రావు కోరారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సూళ్లలో పారిశుధ్య సిబ్బందిని నియమించాలని, బడులకు ఉచిత కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందుతున్నదని తెలిపారు. తల్లిదండ్రుల ఆలోచనకు అనుగుణంగా గత ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులకు మెరుగైన విద్య అందించిందని గుర్తు చేశారు.

ప్రశాతంగా 'పీజీఈసెట్'

- ఉదయం సెషన్ కు 89.86 శాతం హాజరు

విశాలభారతి,స్టేట్ బ్యూరో : ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. హైదరాబాద్, వరంగల్ కేంద్రాలుగా ఆన్ లైన్‌లో విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు ఫస్ట్ సెషన్ లో 89.86 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సెకండ్ సెషన్ కు 80.31 శాతం మంది అటెండయ్యారు. కాగా అభ్యర్థులు రెస్పాన్స్ షీట్ ను వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని పీజీఈసెట్ కన్వీనర్ అరుణ కుమారి స్పష్టంచేశారు

నేడు గ్రూప్- 1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక 'కీ'

విశాలభారతి,స్టేట్ బ్యూరో : రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన టీజీపీఎస్సీ, జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా 895 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 4.03 లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక 'కీ' నేడు విడుదల చేయనున్నారు. అలానే ఈనెల 13 నుంచి 17 వరకు 'కీ'పై ఏవైనా అభ్యంతరాల ఉంటే స్వీకరించనున్నారు. అంతకుముందు 2022 ఏప్రిల్ 26 న 503 పోస్టుల నియామకానికి ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. 2022లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ, ప్రిలిమినరీ నిర్వహించింది. పేపర్ లీకేజీ కారణంగా ఆ ఎగ్జామ్ను రద్దు చేసి రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించింది. కానీ పరీక్ష నిర్వహణలో సరైన నియమ నిబంధనలు పాటించలేదని కొందరు అభ్యర్థులు న్యాయస్థానానికి వెళ్లగా రెండోసారి పరీక్షను హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో టీజీపీఎస్సీ సవాల్ చేసి, మరల వెనక్కి తీసుకుంది. ఈవిధంగా పలుమార్లు గ్రూప్-1 రద్దు అనంతరం తొలిసారి ప్రధాన పరీక్షకు సుదీర్ఘ నిరీక్షణ, ఉత్కంఠలకు తెర దించుతూ భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

మోష్ పబ్ మోసాలకు పోలీసుల చెక్

- మోష్ పని ష్మాష్
- అమ్మాయిలను ఎరగా వేసి దందా
- డేటింగ్ యాప్ లో కొత్త మోసం
- మోష్ పబ్ నిర్వహకులతో కలిపి 8 మంది ఆరెస్ట్

శేరిలింగంపల్లి, విశాలభారతి
ఆన్‌లైన్ డేటింగ్ యాప్ ద్వారా అమాయక సంపన్న వర్గాల యువకులను అందమైన అమ్మాయిలను ఎరవేసి పబ్బులకి పిలిచి లూటీ చేస్తున్న 7 గురు సభ్యుల ముఠాను మాదాపూర్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 2 కార్లు,రూ. కోటి విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు..ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం విలేకరుల సమావేశంలో మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. ఆకాశ్‌కుమార్, సూరజ్‌కుమార్, అక్షత్ నరుల, తరుణ్, శివరాజ్ నాయక్, రోహిత్‌కుమార్, చెర్కుపల్లి సాయికుమార్ లు ఢిల్లీలో వీరంతా కలిసి డెవిల్స్ నైట్ క్లబ్ నడుపుతున్నారు. వీరంతా అమ్మాయిలను రిక్రూట్ చేసే ఆన్‌లైన్ యాప్‌లలో నమోదు చేసుకుంటారు.అందమైన అమ్మాయిల ఫోటోలతో చాటింగ్ చేసి వీరు ఎంచుకున్న పబ్ కు రప్పిస్తారు.ఇక్కడ ఖరీదైన మద్యం తాగించి వచ్చిన లాభాలను వీరంతా కలిసి పంచుకుంటున్నారు. ఇలాంటి ముఠాలు ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలల్లో మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల మాదాపూర్ లోని మోష్ పబ్ లో ఇతరహా నిర్వాకం బట్టబయలైంది. ముఖ్యంగా నష్ట స్థితిలో ఉన్న పబ్, గూగుల్ రేటింగ్‌లు చాలా తక్కువగా ఉన్నవాటిని ఎంచుకొని ఇలా మోసాలకు తెగబడుతున్నారు. ఇప్పటివరకు వీరు సుమారు 50-60 మంది కస్టమర్ల నుండి 30 లక్షల వరకు మోసం చేసినట్లు గుర్తించారు.ఈ మోసం కోసం వారు తిండర్,హిన్స్,బాంబెల్ లాంటి యాప్‌లను వినియోగించినట్లు గుర్తించారు. సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆకాశ్‌కుమార్,సూరజ్‌కుమార్, అక్షత్ నరుల,తరుణ్,శివరాజ్ నాయక్, రోహిత్‌కుమార్, చెర్కుపల్లి సాయికుమార్ అనే నిందితులను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 8 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, 2కార్లు దాదాపు రూ.కోటి విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పిఎస్ సిఐ జి.మల్లేష్,పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకట రమణ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.జగన్, కేశవులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు పరీక్షలు
- త్వరలో ప్రిలిమ్స్ ఫలితాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో : గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఫలితాలను విడుదల చేయనున్నారు.

మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

అక్టోబర్ 21 - జనరల్ ఇంగ్లీష్(క్వాలిఫయింగ్ టెస్ట్)
అక్టోబర్ 22 - పేపర్ 1(జనరల్ ఎస్సే)
అక్టోబర్ 23 - పేపర్ 2(హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ)
అక్టోబర్ 24 - పేపర్ 2 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం అండ్ గవర్నెన్స్)
అక్టోబర్ 25 - పేపర్ 4(ఎకానమి అండ్ డెవలప్‌మెంట్)
అక్టోబర్ 26 - పేపర్ 5(సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్)
అక్టోబర్ 27 - పేపర్ 6(తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్)

నేడు లాసెట్ రిజల్ట్స్

విశాలభారతి,స్టేట్ బ్యూరో : లాసెట్, పీజీఎల్ సెట్ ఫలితాలను గురువారం విడుదలచేయనున్నారు. హైదరాబాద్ లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ రిజల్ట్స్ ను చైర్మన్ లింబాద్రి రిలీజ్ చేయనున్నారు. విద్యార్థులు లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలను %ష్ట్రజూ://శ్రీఖ.ఎఖ.ఎ.ఖ.ఎ.అఅ% వెబ్ సైట్ లో హాల్ టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్ ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని లాసెట్ కన్వీనర్ తెలిపారు.

పాఠశాలల పునః ప్రారంభోత్సవం

పాలకీడు, విశాలభారతి : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోమి నేరేడుచర్ల ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి పాను గోతు చత్రు నాయక్ ఆ ధ్వర్యంలో జడ్పిటిసి రాపోలు నరసయ్య చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములు రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు.

నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తనిఖీలు చేపట్టాలి

పాలకీడు, విశాలభారతి : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది కరువు పరిస్థితుల దృష్ట్యా కష్టకాలంలో ఉన్న రైతన్నలు నష్టపోకుండా ఉండడానికి, అధిక దిగుబడినిచ్చే వరి విత్తనాలను వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా నిరంతర తనిఖీలు చేసి, రైతన్నలు నష్టపోకుండా కాపాడాలని అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం "రైతు భరోసా" పథకం కింద రైతులకు ఒక ఎకరానికి15,000 రూపాయల చొప్పున అన్నదాతలకు అందించాలని, రైతు కూలీలకు ఏడాదికి రూ .12,000 ల చొప్పున అందించి, ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

మహేష్ కి నివాళులర్పించిన దైద

చిట్యాల, విశాలభారతి : ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎడ్డం మహేష్ (38) అకస్మిక మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మహేష్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. రవీందర్ తో పాటు నాయకులు కందిమల్ల శశిపాల్ రెడ్డి,నాగంపల్లి కిషోర్,రాజమళ్ళ జానయ్య, జనార్ధన్, వల్దాసు దశరథ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

- ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చెర్పించండి

మరిపెడ, విశాలభారతి : స్టేజి తండా గ్రామపంచాయతీ నందు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్టేజి తండా పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా ప్రగతిని అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన, విహారయాత్రలు, ప్రజ్ఞాపాటవ పోటీలకు ఒత్తిడి లేని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి, మీ పిల్లల విద్యా అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తోడ్పడగలరని, ప్రభుత్వ పాఠశాల లో విద్యా గొప్పతనం మరియు విద్యార్థుల కు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు విద్యార్థుల కు డిజి తరగతుల ద్వారా విద్యాబోధన జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, తేజు తండా కార్యదర్శి వెంకన్న,కుడియ తండా అంగన్వాడి టీచర్ కుమ్మరి కుంట్ల జ్యోతి, తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవస్థానంలో టెండర్లకి ఆహ్వానం

చిట్యాల, విశాలభారతి : మండలం వెలిమినేడు గ్రామం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి,లడ్డు పులిహోర ప్రసాదములు క్రయ విక్రయాలకు 2024-2025 సంవత్సరంకి గాను టెండరు ప్రక్రియ నిర్వహించడానికి ఆహ్వానం కోరుతున్నామని ఆలయ అధికారి అంబడి నాగిరెడ్డి తెలిపారు. జూన్ 13 గురువారం నాడు ఉదయము 11:30 గంటలకు దేవస్థాన కార్యాలయంలో బహిరంగ టెండర్ నిర్వహించబడుతుందని టెండర్ లో పాల్గొన్నారు.

పాఠశాలల నూతన సౌకర్యాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మణుగూరు, విశాలభారతి : మండల పరిధిలోని కూనవరం ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలను సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై తొలుత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యుద్దీకరణ,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను ప్రారంభించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత టెక్స్ట్ బుక్స్ నోట్

బుక్స్ మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ వేసవిలో ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ,మైనర్ రిపేర్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసిందని,ప్రైవేటు పాఠశాలలకు దీటుగా,ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్యను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఏనిక ప్రమీల,కూనవరం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ, వీరస్వామి,ఎంపీడీవో శ్రీనివాస రావు,ఎంపిఓ పల్నాటి వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో స్వాగతం పలుకుతున్న పాఠశాలలు

పాలకీడు, విశాలభారతి : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దాదాపు 45 రోజుల తర్వాత బడి గంట మోగిందని, కాకపోతే విద్యార్థులకు అన్ని సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనులు ముందుకు సాగటం లేదని టీచర్ల పోస్టుల భర్తీపై దృష్టి సాధించాలని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ, టీచర్ పోస్టుల భర్తీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రిటైర్మెంట్ అయినఉపాధ్యాయ స్థానంలోకొత్త ఉపాధ్యాయులను నియమించక పోవడం వల్ల విద్యార్థులకు సబ్జెక్టులు బోధించేవారు లేక ప్రైవేటు పాఠశాల పిల్లల కంటే చదువులో వెనుకబడి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వృధాగా వరదల పారుతున్న మిషన్ భగీరథ నీళ్లు

- మిషన్ భగీరథ పైప్ లైన్ పగలి పోతే పట్టించుకునే నాధుడే లేడా?
- పట్టించుకునే అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

మరిపెడ, విశాలభారతి : మరిపెడ మండల మున్సిపాలిటీలో, గ్రామాల్లో నీళ్లు లేక జనాలు అల్లాడిపోతుంటే ఇక్కడ మాత్రం నీళు వృధాగా రోడ్డు మీద పొర్లిపోతున్నాయి. మరిపెడ మండలం కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ ముందు మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి రోడ్డుపై నీళ్లు ఏరుల పారుతున్నాయి ఒకపక్క నీళ్లు లేక గ్రామాలలో అల్లాడి పోతున్నామంటే ప్రజలు ఇక్కడ మాత్రం వృధాగా నీళ్లు రోడ్డుపై పోవడం చూసి స్థానికులు మండిపడు తున్నారు ఇట్టి విషయాన్ని అధికారుల గమనించి మరమ్మతులు చేయాలని కోరారు. గత 20 రోజుల నుండి మిషన్ భగీరథ పైప్లైన్ లీకై పగిలి నీరు వరదల్లా పారుతుంటే పట్టించుకునే నాధుడే లేడా అధికారులు పేరుకే ఉన్నారు కానీ పనికి ఏమో వెనక అడుగు వేస్తున్నారని గ్రామస్తుల ఆవేదన మిషన్ భగీరథ పైప్ లైను పట్టించుకోరా తక్షణమే మెషిన్ భగీరథ పైప్లైన్ పగిలిన వాటిని మరమ్మతులు చేపించి వాటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

చదువుతోనే పిల్లల జీవితాల్లో వెలుగు

భద్రాచలం, విశాలభారతి : మండలంలోని నన్నఎ నేని మోహన్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో ప్రొ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని, నేను కూడా ఈ స్కూల్లోనే చదువుకొని డాక్టర్ అయ్యాను. మీరు కూడా మంచిగా చదువుకొని మంచి స్థాయికి రావలని కోరారు. ప్రభుత్వ బడులలో చదువులు - మీ పిల్లల జీవితానికి వెలుగులు నింపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్,నర్రా రాము,తాళ్ళపల్లి రమేష్ గౌడ్,చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

- సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి

సూర్యాపేట, విశాలభారతి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉచితంగా విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోలిపేటలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన యూనిఫామ్స్, పుస్తకాలు, నోట్ బుక్స్ అందించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పాఠశాల ప్రారంభమైన మొదటి రోజే విద్యార్థులకు యూనిపామ్స్, బుక్స్ ఉచితంగా పంపిణీ చేయడం చాలా గర్వకారణమని తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని పుట్టిన ఊరు, స్కూలుకు , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ , వెంకట్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కామ్రేడ్ పులుసు రాములు మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు

నూతనకల్, విశాలభారతి : మండలం చిల్పకుంట్ల లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పులుసు రాములు(60) రాత్రి పది గంటల సమయంలో అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి రాములు భౌతిక కాయంపై ఎర్రజెండాను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. నాయకులు మాట్లాడుతూ రాములుకుటుంబం మొత్తం కమ్యూనిస్ట్ కుటుంబమే అని, ఎర్రజెండా చేతపట్టి ఎన్ని ఆటుపోట్లు నిర్భందాలు ఎదురైనా సిపిఎం పార్టీ వైపు నిలబడ్డ నీకారపైనా వ్యక్తి అని రాములు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అచ్చయ్య, తోట్ల లింగయ్య, తోట్ల రాంబాబు ,బొజ్జ శ్రీను ,పోలేపక శ్రీను ,సామ సురేందర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, ఇరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

కలెక్టర్ వెంకట్రావు

కోదాడ, విశాలభారతి : మునగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పాఠశాల పున ప్రారంభం సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు యూనిఫార్మ్, పాఠ్య పుస్తకములు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ లలో విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఇస్తుంది అని అన్నారు. సంభావన సంఘం గ్రూప్ ల ద్వారా విద్యార్థుల తల్లులతో యునిఫామ్స్ స్టిచింగ్ చేయడం ద్వారా నాణ్యమైన కుట్టడం ఉంటుంది అని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి డ్రెస్ కు తగినంత పారితోషికం కూడా చెల్లిస్తున్నది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ప్రత్యేక అధికారి ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి

శిరీష, కోదాడ ఆర్డిఓ సత్యనారాయణ, జడ్పిటిసి జ్యోతి, మునగాల ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పల రజిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● ఎమ్మెల్యే వేముల ● బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నకిరేకల్, విశాలభారతి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ప్రో. జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు గొప్పవాల్లని,139 విధ్యార్థులకు గాను 136 విద్యార్థులు 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉన్నటువంటి విద్య విధానాలను సమూలంగా మార్పులు చేయనున్నారని మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే విధంగా తీసుకురానున్నారని అన్నారు. నా వంతుగా నియోజకవర్గం లోని అన్ని పాఠశాల అభివృద్ధికి పాటు పాడుతానని,త్వరలో నేను కూడ ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రైమరీ నుండి 5వ తరగతి వరకు ఒక స్కూల్ ని ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన ప్రభుత్వంలో నాడు – నేడు కార్యక్రమంలో మన ఉద్దీపన కార్యక్రమలను వివరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మేకల నాగయ్య, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాకుతో ఎద్దు దుర్మరణం

మరిపెడ, విశాలభారతి : విద్యుత్తు తీగలు తగిలి దూకేటీ ఎద్దు దుర్మరణం చెందిన సంఘటన అబ్బాయి పాలెం గ్రామ శివారులో జరిగింది. మండలంలోని గాలి వారి గూడెం గ్రామానికి చెందిన నాగిపోయిన వెంకన్న యాదవ్ కు చెందిన ఎద్దు రెండు రోజుల క్రితం మేత కోసంవదిలిపెట్టారు. మేతమేసుకుంటూ అబ్బాయిపాలెం శివారు దేవుని గుట్ట సమీపాన విద్యుత్తు తీగలకు తగిలి దుర్మరణం చెందింది, రెండు రోజుల తర్వాత గుర్తించిన అతను పొయ్యి చూసేవారికి ఎద్దు చనిపోయి వాసి ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏ ద్దుతో వ్యవసాయం సాగేదని చేతికి వచ్చిన ఎద్దు చనిపోవడంతో కుటుంబ సభ్యులు దుకటిస్తున్నారు. ఎద్దు విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని రైతు వెంకన్న యాదవ్ తెలిపారు. దాన్ని చూసిన రైతు వెంటనే విద్యుత్ అధికారులకు వెటర్ని అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు

దేవరుప్పుల, విశాలభారతి : సింగరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులను ఓయూ జెఏసి వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వి రెడ్డి అభినందించాడు. గత సంవత్సరం పదవ తరగతిలో 9.8 పాయింట్స్ సాధించి పాఠశాలలో టాపర్ గా నిలిచిన జోగు కావ్య, 9.7 పాయింట్స్ సాధించి రెండవ స్థానంలో నిలిచిన బెల్దె సాహితి మరియు బేతి వైష్ణవిలకు ఈ సందర్భంగా అయన రూ.10,000 బహుమానం అందించారు.పృథ్వి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువు రాదు అనుకునే వారికి ఈ ఫలితాలే సమాధానమని,ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అయన అభినందించారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రమే అర్హత కలిగిన ఉన్నత విద్యావంతులయిన ఉపాధ్యాయులు,ఇన్ఫ్రాస్ట్రక్చర్, మెరుగయిన వసతులు ఉన్నాయన్నారని,కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనకు 600 కోట్ల రూపాయలు కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ జీ కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాల సంఘం ఎన్నికలు నిర్వహించాలి

చిట్యాల, విశాలభారతి : వెలిమినేడు గ్రామం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు త్వరగా నిర్వహించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు అరూరి శ్రీశైలం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు ప్రతి సంవత్సరం మే నెలలో ఓటర్ లిస్ట్ జాబితా వేసి జూన్ నెలలో డైరెక్టర్లు, చైర్మన్ ఎన్నికలు నిర్వహించాల్సింది ఉండగా అధికార పార్టీ నాయకులు ఎన్నికలు నిర్వహణలో జాప్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఇలాంటి ప్రయత్నాన్ని విరమించుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్ గడ్డం సూర్యప్రకాశ్ రెడ్డి, నాయకులు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాతి శ్రీనివాస్,శిరబోయిన రవి, పైళ్ళ రఘుమారెడ్డి,దేవిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిటరసీ కాంపిటీషన్లో ఇమాంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థి

సూర్యాపేట, విశాలభారతి : ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఫైనాన్షియల్ లిటరరీ కాంపిటీషన్లో ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శ్రీధర్ రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి విజయాన్ని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.శంకర్ నాయక్ తెలియజేశారు. కాగా గతంలో జిల్లా స్థాయిలో ఇదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు శ్రీ హర్షిత, శ్రీధర్ జిల్లా స్థాయిలో మొదటి, రెండో స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు చేతులమీదుగా బహుమతిని అందుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రస్థాయిలో విజయాన్ని సాధించిన శ్రీధర్ కి బుధవారం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ సర్టిఫికెట్, నగదు ప్రోత్సాహాన్ని అందించి విద్యార్థి శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి.శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి విజయం సాధించడం పట్ల ఆనంద వ్యక్తం చేస్తూ ఇన్చార్జి టీచర్ శ్రీరాములు, విద్యార్థిని అభినందించారు.

కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా పత్తెం రవీందర్ ఎన్నిక

చిగురుమామిడి, విశాల భారతి : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా పత్తెం రవీందర్ మంగళవారం ఎన్నికయ్యారు. పాల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిని, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కానవేని హనుమయ్య,కానవేని మల్లయ్య,పత్తెం తిరుపతి,ఆరేపల్లి తిరుపతి,పత్తేం సమ్మయ్య,కానవేని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపు అనుమతులను రద్దు చేయాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్

దేవరుప్పుల, విశాలభారతి : మండలంలోని గొల్ల పెల్లి,రాంబోజి గూడెం వాగుల నుండి ఇతర మండలంలోని రిజర్వాయర్లకు ఇసుక తరలింపు అనుమతులను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని,అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి రామోజీ గూడెం వాగుల నుండి ఇసుక ఇతర మండలాలకు తరలించడం వల్ల వాగుల పక్కన ఉన్న రైతుల బోర్లు అడుగంటి పోతున్నాయని రైతులు ఆందోళనలో ఉన్నారని,ఇప్పటికే పకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఇసుక తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఏర్పడుతుందని,ఒక పక్క నిత్యం రైతుల గురించి ప్రభుత్వాలు రైతు ప్రభుత్వం అని చెబుతూనే మరోపక్క రైతులకు నష్టం వాటిల్లే పనులు చేస్తున్నారని, దీనివల్ల రైతులు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తారని, ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు ఇసుకను తరలించకుండా చూడాలని, లేనియెడల రైతులను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఘనంగా నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నూతనకల్, విశాలభారతి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు నేల్లుట్ల మహేష్, ఇరుగు కిరణ్, బంటు బంద్రీ, ముడ్ మోహన్ నాయక్, మట్టి నరేష్, ముల్కలపల్లి గణేష్, మడ్డి శ్రావణ్,బంటు క్రాంతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు బొల్లేద్దు నాగయ్య , ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉప్పుల మురళి యాదవ్, మరికంటి అశోక్, పంతం సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, రాము, అనంతుల మహేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక

● అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

సూర్యాపేట, విశాలభారతి : 2024-25 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థి, విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో బెస్ట్ అవైలబుల్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థి, విద్యార్థులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ 3,5, 8 తరగతులకు గాను జిల్లాకు 31 సీట్స్ కేటాయించిందని జిల్లాలో 3వ తరగతి కి సంబంధించి 110 దరఖాస్తులు, 5వ తరగతికి 126 దరఖాస్తులు అలాగే 8వ తరగతికి 94 దరఖాస్తులు మొత్తం 330 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థుల కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో లాటరీ పద్ధతి ద్వారా 3వ తరగతిలో 16 మంది, 5వ తరగతిలో 8 మంది అలాగే 8వ తరగతిలో 7 మంది మొత్తం 31 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. శంకర్, సూపరిండెంట్, శ్రవణ్ కుమార్, డి.ఈ.ఓ కార్యాలయ సూపరిండెంట్ పార్థ సారధి, గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల, విశాలభారతి : మండల కేంద్రానికి చెందిన తోటకూరి వెంకటయ్య భార్య తోటకూరి ఐలమ్మ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి నర్సయ్య,రెడ్డిరాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ ఉప్పుల ఐలయ్య,చింత ఎల్లయ్య,తోటకూరి రమేష్,రెడ్డిరాజుల ఎల్లప్ప , గోడిశాల శ్రీను,బొనగిరి శ్రీను,రెడ్డిరాజుల కిష్టయ్య,పాము యాకన్న, ఉప్పుల బాబు,యువజన నాయకులు ఉప్పుల ప్రకాష్ తోటకూరి మహేష్, కారుపోతుల యాకస్వామి, లోడంగి రాజు,పథెపురం శేఖర్,చిలుకూరి ఉమేష్,చింత శ్రీకాంత్, లోడంగి యాకన్న తదితరులున్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో దేవేందర్ జన్మదిన వేడుకలు

శాలిగౌరారం, విశాలభారతి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ నాయకులు పుల్లూరి దేవేందర్ జన్మదిన వేడుకలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్, భూపతి వెంకన్న, పడాల రమేష్, దేవరకొండ జయరాజు, లింగాల శేఖర్, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేకొండలో ఘనంగా రేణుక ఎల్లమ్మ జాతర

చిగురుమామిడి, విశాల భారతి : గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో బుధవారం గౌడ సంఘం అధ్యక్షులు పాకాల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య పుర వీధుల గుండా గ్రామ శివారులోని ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొత్తూరు సంధ్యా రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,తాజామాజీ సర్పంచ్ పిట్టల రజిత శ్రీనివాస్,గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పాకాల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అడక్వసితో ఉపాధ్యాయుల పుట్టగొడుగుతున్నారు

▶▶ టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్

మహబూబాబాద్, విశాల భారతి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులులలో నష్టపరిచే విధంగా అదక్వసిని తీసుకొచ్చి దళిత, గిరిజన ఉపాధ్యాయుల పుట్టగొడుగుతున్నారని టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ ఆరోపించారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం మండలాల్లో 20 సంవత్సరాలు నుండి ప్రత్యేక %+ూ% ద్వారా అపాయింట్మెంట్ అయి, మూడు పర్యాయాలు100 శాతం ప్రమోషన్ తీసుకున్న గిరిజన ఉపాధ్యాయులను అడక్వాసి లెక్కలో చూపించి, ప్రమోషన్ రాకుండా అడ్డుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డీఈవో కి వినతిపత్రం ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగన్న, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఏటీఎఫ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎంపీటీసీత



చిట్యాల, విశాలభారతి : వెలిమినేడు గ్రామంలో మిషన్ భగీరథ నీటి పైప్ లైన్ కు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని వెలిమినేడు ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్య క్షులు దేశబోయిన స్వరూప నరసి ంహా డిమాండ్ చేశారు.ఈ సందర్భ ంగా మాట్లాడ ుతూ మిషన్ భగీరథ పనులు పూర్తి చేయకుండా అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార ని గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కొరకు 5 ట్యాంకులకు వాటర్ పైపులైన్ వేశారు. వాటి నుంచి ఇంటింటికి నీటి సరఫరా కొరకు పైపులైన్ వేయాలి. కానీ ఇప్పటి వరకు 1శాతం పైపులైన్ వేశారు. దీనికి సంబంధించి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈకి ఫోన్ చేస్తే స్పందించడం లేదని గత ప్రభుత్వ హయాంలో మండల సమావేశంలో అడిగినా ఇంత వరకు చర్యలు లేవు.5 ట్యాంకు లను ప్రస్తుతం వాడకపోవడం వల్ల అవి రిపేర్ శిథిలావస్థకు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మిషన్ భగీరథ నీటి సప్లై కోసం జనరల్ కనెక్షన్ కాకుండా కొన్ని గృహాలకు ప్రత్యేక కనెక్షన్ ఏర్పాటు చేయడం అధికార నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా చదవాలి

చిట్యాల, విశాలభారతి : విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని చదువు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కె.వి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా బోధన చేస్తున్నామని ఇప్పటికే ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషాకుమారి, ఉపాధ్యాయులు రామోజీ, వెంకన్న, శంకర్, శాలినీ, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే... నాణ్యమైన విద్య

▶▶ బడిబాటను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ టిపిఆర్

పటాన్ చెరు(అమీన్ పూర్), విశాలభారతి : ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి కొల్లూరు చంద్రకళ గోపాల్, మహదేవ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చంద్ర శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

▶▶ హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు
▶▶ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, బుక్స్ పంపిణి

తొర్రూరు, విశాలభారతి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు తెలిపారు. నూతన విద్యాసంవత్సర ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల బలోపేతాకిని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి, మధూకర్, రాజేవ్వర్, కుమార్, సంపత్, సంపత్ కుమార్, శంకర్, తస్లిమ సుల్తాన, నారాయణ, మహేందర్, రవీందర్, చంద్రప్రకాష్, మల్లీశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మేలు చేసే ఆర్గానిక్ ఉత్పత్తులు

▶▶ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ

ఎల్బీనగర్ విశాలభారతి : వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర హెర్బల్స్ ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిం చారు. ఈ సంధర్భంగా హెర్బల్ ఔట్ లేట్ లో ఉన్నా ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలిం చారు. ఆరోగ్యానికి మేలు చేసే మెరుగైన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు అందించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, నిర్వాహకులు అయ్యప్ప, రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెళ్ల వేములయ్య గౌడ్, ఖాజా శ్రీనివాస్, డా. బొగ్గు సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెన్షనర్ల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

▶▶ ఆల్ పెన్షనర్ల అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ▶▶ రాష్ట్ర కార్యదర్శి టి సీతారాం

మరిపెడ,విశాలభారతి : తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులు ఆల్ పెన్షనర్ల సమస్యలను పెండింగ్లో ఉన్నాయని వారికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్స్ హ్యాండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాదే అశోక రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వాలు కొలువి తీరాయని, కానీ ఈ ప్రభుత్వాలు పెన్షనర్ల సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఉన్నబడ్జెట్ ను ఎన్నికల ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని మంత్రివర్గ సహచరులు పదేపదే చెబుతున్నారని తెలిపారు. ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, త్వరలో మా సంఘం ఆధ్వర్యంలో పిఆర్సి తదితర సమస్యలు సాధన కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య మండల కార్యదర్శి జి వీరయ్య తొర్రూర్ కార్యదర్శి కే వెంకటాచారి, నాగేశ్వరరావు, మీ ప్రేమలత, ఎస్ వీరస్వామి, ఇద్దయ్య, వాల్యా, పాల్గొన్నారు.

గోన్ గొప్పుల నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

బాల్కొండ,విశాలభారతి : బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలంలోని గోన్ గొప్పుల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా వంజరి శంకర్, వైస్ ప్రెసిడెంట్ గా కుమ్మరి రాజన్నను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విడిసి సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

▶▶ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి

సైదాపూర్, విశాల భారతి : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అందుకోసం ప్రభుత్వాలు సకల సౌకర్యాలు అందిస్తున్నట్లు ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభ రోజును పురస్కరించ ుకుని మండల కేంద్రంలోని వెన్నెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆది నుండి నేటి వరకు నాణ్యమైన విద్యతో పాటు ఆన్ని రంగాలలో ఎదిగేలా మంచి విద్యను అందిస్తున్నాయని, దేశ, రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖులతో పాటు చిరుద్యోగుల నుండి అత్యున్నత స్థాయి ఉద్యోగులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రయోజకులు ఐనవారేననీ గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో అన్ని పాఠశా లల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే ఏకైక మండలంగా నిలవడం హర్షణీయమ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి, సైదాపూర్ ఎంపీటీసీ సభ్యులు తొంట ఓదెలు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ తలగంప మంజుల, ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ బాబు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి

వనపర్తి విశాల భారతి : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నంతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. బుధవారం బడిబాట కార్యక్రమం లో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజన వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి తో కలిసి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి హాజరయ్యారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతీ పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలల్ పవర్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించడమే కాకుండా, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని.. కాబట్టి అందరూ బాగా చదువుకొని భవిష్యత్ లో గొప్పగా ఎదగాలని సూచించారు.

విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య:

పిల్లలు పౌష్టికహారం తీసుకుని చక్కగా చదువుకోవాలని జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే బాగా చదువుకోవాలని, ఈ వయసు మళ్ళీ తిరిగి రాదని సూచించారు. విద్యా రంగం పై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పదో తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సత్కరించారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ పునః ప్రారంభం

ధర్పల్లి విశాల భారతి : ధర్పల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మళ్లీ పునః ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇటీవలే ముగిసిన పార్లమెంటు ఎన్నికల కోడ్ దృష్ట్యా "ప్రజా పాలనలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500/- లకే సిలిండర్ సమస్యలు లబ్ధి పొందలేని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు మండల ప్రజా పరిషద్ కార్యాలయము సమర్పించగలరని, ప్రతిరోజూ ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు.

ఎల్ఓసి అందజేత

బాల్కొండ,విశాలభారతి : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన గుండ గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించగా, ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల కోసం రూ.1లక్ష80వేల ఎల్ఓసిని మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ కౌన్సిలర్ రమేష్‌ని పరామర్శించిన మాజీ మంత్రి...!!

వనపర్తి విశాల భారతి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్ ఇంటికి వెళ్లి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. జరిగిన యాక్సిడెంట్ సంఘటనలు, నేషనల్ హైవే పై నియమాలను వివరించారు. ప్రయాణములో అన్ని జాగ్రత్తలు తీసుకున్నా దురదృష్టం వెంటాడినప్పుడు ఇటువంటి సంఘటనలు జరుగుతాయని ధైర్యంగా ఉండాలి అని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్, నందిమల్ల. అశోక్,మాధవ్ రెడ్డి,నరేష్ పలువురు ఉన్నారు.

బ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు..

చిగురుమామిడి, విశాల భారతి : కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో షష్టి తిథిన బుధవారం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమితి సుబ్రహ్మణ్య స్వామికి అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక హెరీమం కార్యక్రమం నిర్వహించుకొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

ముత్యాల సునీల్ కుమార్‌కు ఘనస్వాగతం

బాల్కొండ,విశాలభారతి : ఇటీవలే అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని బాల్కొండ నియోజకవర్గానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కు కాంగ్రెస్ యువనాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దైడి సురేష్,మొహమ్మద్ అబ్దుల్ జుబేర్, సయ్యద్ నవీద్ భాయ్, మహమ్మద్ జిషన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి పై ముల్కనూర్ స్టేషన్‌లో ఫిర్యాదు

భీమదేవరపల్లి విశాల భారతి : మండలం లోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బుధవారం కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ని టార్గెట్ చేస్తూ కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలపై తీవ్రంగా మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అందులో మండలం కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు సదానందం శ్రావణ్ సంపత్ మీస మహేష్ ప్రకాష్ రాజు అనిల్ తకిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దుస్తులు,పాఠ్య పుస్తకాల పంపిణీ

బాల్కొండ,విశాలభారతి : బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠశాల దుస్తులను,పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి స్వామి తెలిపారు. బుధవారం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో,అలాగే మండలంలోని జాగీర్యాల,ఎంజి తండా గ్రామంలోని జిల్లా పరిషత్,మండల పరిషత్ పాఠశాలల్లో ఉచితంగా పాఠశాల దుస్తులను,పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఎంపిడిఓ సంతోష్ కుమార్,మెప్మా అధికారి నందం రెడ్డి, జాగీర్యాల ఎంపిటిసి సుమలత రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

- ఎమ్మెల్యే మందుల సామేలు

శాలిగౌరారం, విశాలభారతి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెర్క కొండారం గ్రామంలో మండల పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు గొప్పవాడేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉన్నటువంటి విద్యా విధానాలను సమూలంగా మార్పులు చేయనున్నారని విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నంత చదువులు చదవాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుబడుతామని బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రనీలా యాదగిరి, ఎంఈఓ నాగయ్య, ఎంపీడీవో లక్ష్మయ్య, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మందుల సైదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య కల్పించాలి

టీఎంజేయు డిమాండ్ కలెక్టర్ కు వినతిపత్రం

మహబూబాబాద్, విశాలభారతి : జిల్లాలో పత్రికల్లో మీడియా లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ బుధవారం తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. చాలా జిల్లాలలో జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మాల జర్నలిస్ట్ సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్, గండమల్ల రోశయ్య, కమటం నాగేశ్వరరావు, కార్తీక్, లు పాల్గొన్నారు.

మృత్యురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

గుంటి ఎల్లయ్యను అభినందిస్తున్న గ్రామస్తులు..

చిగురుమామిడి, విశాల భారతి: ఆపదలో అండగా నిలుస్తూ, తనకు తోచిన సహాయం అందజేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య. మండలంలోని రామంచ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దర్శనం సుశీల కుటుంబ సభ్యులకు గుంటి ఎల్లయ్య బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందించినట్లు చెప్పారు. పేదలకు అండగా నిలుస్తున్న గుంటి ఎల్లయ్య గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి,వర్గాల ఐలయ్య,చెరుకు రాజయ్య,తుంగ సదానందం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్య

- విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

తుర్కయంజాల్, విశాలభారతి : తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారాయని, అన్ని సౌకర్యాలతో విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్నారని తుర్కయంజాల్ కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ అన్నారు. యంజాల్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భిక్షమయ్య, విద్యా కమిటీ చైర్మన్ చెక్క రేణుకతో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

కోహెడలో పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతి భాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు స్వప్నతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దన్నె రాజు, జగన్ రాజు, నరసింహ, లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, రాధామధవి, కొండయ్య, మంజుల, జగదీష్ చారి, కృష్ణ కుమార్, వెంకటేష్, యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పద్మ, శీలం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమిష్టి కృషితోనే అధిక ఆదాయం..

చిగురుమామిడి, విశాల భారతి : రైతుల సమిష్టి కృషితోనే రైతులు అధిక లాభాలు సాధించవచ్చని చిగురుమామిడి మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం మేనేజింగ్ డైరెక్టర్ కూతురు నరసింహారెడ్డి, సీ ఈ వో మొహమ్మద్ జాకీయుద్దీన్ లు తెలిపారు. బుధవారం మండలంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతు సభ్యత్వం నమోదు ప్రక్రియలో భాగంగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల రైతులను సమన్వయ పరుస్తూ,వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.రైతు సభ్యులు పండించిన పంటలను సంఘం నేరుగా విక్రయించడం జరుగుతుందన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటలను జిన్నింగ్, ప్రాసెసింగ్,మిల్లులు మొదలైన వాటిని స్థాపించి వ్యాపారాలు సాగించవచ్చన్నారు. చిగురుమామిడి మండలంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం మేనేజింగ్ డైరెక్టర్ కూతురు నరసింహారెడ్డి,సీఈఓ మొహమ్మద్ జఖీ యుద్దీన్,డైరెక్టర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లకు తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల

భీమదేవరపల్లి విశాల భారతి : మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల గత ఐదు సంవత్సరాల క్రితం విద్యార్థులేక మూయబడింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ఆదేశించారు. దీంతో బుధవారం తిరిగి పాఠశాలను పున ప్రారంభించారు. ఉపాధ్యాయురాలుగా డిప్యూటేషన్ పై శ్యామల ను కేటాయించారు. విద్యార్థులకు ఆంగ్లంలో,నాణ్యమైన విద్యాబోధన అందిస్తామని అధ్యాపకులు గ్రామస్తులకు సూచించారు. మన గ్రామ పిల్లలందరినీ మన పాఠశాలకే పంపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి శ్యామల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శ

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి విశాల భారతి : వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన మహేష్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వనపర్తి లోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని చూసి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. వారికి మేము అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో పాటు హాస్పిటల్ సిబ్బందితో సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది తో మాట్లాడి మృతదేహాన్ని అంబులెన్స్ లో వాళ్ల సొంత గ్రామానికి తరలించాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సందర్శించిన అదనపు కలెక్టర్

బాల్కొండ,విశాలభారతి : అమ్మ ఆదర్శ పాఠశాల పనులను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ సందర్శించారు.బాల్కొండ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.సకాలంలో పనులు పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్,పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి,ఎంఈఓ బట్టు రాజేశ్వర్,ఉపాధ్యాయులు బృందం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్య వలయంలో ప్రారంభమైన విద్య

వనపర్తి విశాల భారతి : ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..ఒకే జత యూనిఫామ్ మాత్రమే పంపిణీకి సిద్ధంగా ఉంది. మరి రెండో జత ఏది ? 70 శాతం మంది విద్యార్థులకు మాత్రమే కొత్త పాఠ్యపుస్తకాలు మిగతా 30 శాతం మంది విద్యార్థులకు పాత పుస్తకాలే శరణ్యమా.. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా విద్యాశాఖ డైరెక్టర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. 2024 – 25 విద్యా సంవత్సరం నేటి నుండి ప్రారంభం అవుతుందని సమస్యల వలయంలో విద్యా సంవత్సరం ప్రారంభం అవడం జరిగిందని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్ గోపాలకృష్ణలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయులు లేక పోవడంతో పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులకు పాఠాలు ఎవరు బోధించాలని వారు ప్రశ్నించారు. ఇటీవల కాలంలో కొత్తగా రెండు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు అనుమతి లేకుండా అడ్మిషన్లు గత మూడు నెలల నుంచి చేర్పిస్తున్నారని ఆరోపించారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మీ నారాయణ మైబూసి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్:- మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, విశాలభారతి : విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా ఆదిభట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని , గ్రామానికి , తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు మంచి పేరు , ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. పుస్తకాలకు మించిన స్నేహితులు లేరని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నల్లవోలు పాండురంగారెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి : ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తేవడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ కు ధీటుగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్), పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా విద్యాసంస్థల్లో విద్యాబోధన కొనసాగుతోందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విద్యాసంస్థల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్జల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారు

- విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల చదివించాలి.

ధర్పల్లి, విశాల భారతి : ధర్పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హాజరయ్యారు. పాఠశాల అదనపు తరగతి గదుల భవనం, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. బడి బాటలో భాగంగా ప్రభుత్వం విద్య రంగంలో ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, సీఎం రేవంత్ రెడ్డి లాంటి వారు పెద్ద పెద్ద స్థాయిలో ఉన్నారు,కావున ప్రతి ఒక్కరు ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి ఉన్నత విద్యావంతులను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక, తాహశీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ రాజేష్, ఐకెపి సునీత,ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ మాస్టర్ జ్యోతిరాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించండి

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

వనపర్తి విశాల భారతి : గత ప్రభుత్వం పైలాట్ ప్రాజెక్టుగా బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రభుత్వ పాఠశాలను మెరుగుపరిచేందుకు కోటి రూపాయలు మౌలిక సదుపాయాల కోసం ఇస్తున్నట్లు ప్రకటించింది. నేటి విద్యా సంవత్సరం ప్రారంభం వరకు రాకపోవడం విడ్డూరమని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. బడిబాట కార్యక్రమం లో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలను సందర్శించారు. జిల్లాలోని ప్రథమ పాఠశాల లో వెంటనే సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు తయారుచేసిన పాఠశాల అని, గొప్ప గొప్పోళ్ళు చదివిన ఈ పాఠశాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి పాఠశాల బాగుకోసం కోటి రూపాయలు ప్రకటించారు కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో పనులు కాలేదని వెంటనే ఆ డబ్బులను వెచ్చించి పాఠశాలను బాగు చేయాలని, జిల్లాలోని ఈ పెద్ద పాఠశాలను బాగు చేయకుంటే మిగతా పాఠశాలలను ఎలా బాగు చేస్తారని ప్రశ్నించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
గురువారం, 13.06. 2024
హైదరాబాద్

హరోం హర' ఫ్యాన్స్ కాలర్ ఎగరేసుకునేలా ఈ సినిమా వుంటుంది

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యుజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. యంగ్ హీరోలు అడివి శేష్, విశ్వక్ సేన్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు తో సుధీర్ బాబు ఆడియో ఇంట్రాక్షన్ ని రిలీజ్ చేశారు. ఆడియో ఇంట్రాక్షన్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. హరోం హర టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా ట్రైలర్ చూశాను. చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది. సుధీర్ బాబు చాలా కొత్తగా కనిపించారు. బ్యాగ్ డ్రాప్, ప్రెమైజ్ కొత్తగా వుంది. ఈ రోజుల్లో ఆడియన్స్ ఇలాంటి బ్యాక్ డ్రాప్ ని ఇష్టపడుతున్నారు. హరోం హర టైటిల్ ట్రాక్ చాలా నచ్చింది. టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేసింది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. ఈ ఈవెంట్ కి చీఫ్ గెస్ట్ లు గా వచ్చిన విశ్వక్, అడివి శేష్ కి థాంక్స్. మా నాన్న గారు ఫస్ట్ టైం నా సినిమాకి సంబధించిన ఈవెంట్ కి రావడం ఆనందంగా వుంది. ఆయన రైట్ సినిమాకే వచ్చారని నాకు తెలుస్తుంది. మహేష్ బాబు బిజినెస్ మ్యాన్ సినిమాలో 'నీ టార్గెట్ టెన్ మైల్స్ అయితే ఏమ్ ఫర్ ది లెవంత్ మైల్' అని వుంటుంది. నేను ట్వెల్త్ మైల్ కి గురి పెట్టాను. కొట్టాను. ఒక సాలిడ్ సినిమా తీసి, ఎంతో మందికి చూపించి, వారు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ తో ఇంత నమ్మకంగా మాట్లాడుతున్నాను. ఈ సీన్ ఎలా తీస్తే పగిలిపోతుంది, ఈ ఫ్రేం ఎలా చూస్తే అదిరిపోతుందనే అప్రోచ్ తో ఈ సినిమా చేశాం. ట్రైలర్ లో చూస్తున్న ప్రతి డిటేయిల్ టీం అందరి ఎఫర్ట్ వుంది. ఇప్పటివరకూ తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి బ్యాక్ డ్రాప్ తో ఎలాంటి సినిమా రాలేదు. సినిమా చూసినప్పుడు ఆడియన్స్ ఇదే ఫీల్ అవుతారు. జూన్ 14న ప్లీజ్ వాచ్ ఇట్ ఇన్ థియేటర్స్. సూపర్ స్టార్ట్ కృష్ణ గారు నా మావయ్య. నా హీరో. హరోం హర ఆయన కోరుకున్న సినిమా. ఆయన నన్ను ఎలాంటి క్యారెక్టర్ లో చూడాలని అనుకున్నారో అలాంటి సినిమా అని చాలా కాన్ఫిడెంట్ గా చెబుతున్నాను. ఆయన ఆశీస్సులు వుంటాయి. డైరెక్టర్ జ్ఞానసాగర్ ఓ తుపాకీ పట్టుకొచ్చి ఈ కథని నెరేట్ చేశాడు. తను ఊహించిన వరల్డ్ ఎలా వుంటుందో క్లియర్ గా అర్థమైయింది. సుబ్రహ్మణ్యం క్యారెక్టర్ పై ఫుల్ క్లారిటీ వచ్చింది. ఇంత మంచి సినిమా తీసిన జ్ఞానసాగర్ కి థాంక్స్. ఫుల్ ఎక్స్ పెక్టేషన్స్ తో థియేటర్స్ కి వెళ్ళినా ఆ ఎక్స్ పెక్టేషన్స్ ని రీచ్ అయ్యేలా వుంటుంది. ప్రొడ్యూసర్స్ సుమంత్, సుబ్రహ్మణ్యం ఈ కథకు ఫుల్ గా జస్టిస్ చేశారు. ఈ సినిమాతో ఈ ఇద్దరూ ఇండస్ట్రీలో స్ట్రాంగ్ ప్రొడ్యూసర్స్ గా నిలబడతారు. డివోపీ అరవింద్ అదరగొట్టాడు. చేతన్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్గెస్ట్ ఎసెట్. మ్యూజిక్ అదిరిపోయింది. సినిమా చూసిన ప్రతి ఆడియన్ సుబ్రమణ్యంలా ఫీలౌతాడు. దీనికి ముఖ్య కారణం చేతన్ ఇచ్చిన మ్యూజిక్. తన ఫ్యూచర్ లో పెద్ద హీరోలతో పని చేస్తాడనే నమ్మకం వుంది. ఆర్ట్ డైరెక్టర్ రాము గారు ఎక్స్ లెంట్ వర్క్ చేశారు. ఎడిటర్ రవితేజ గారు ఎక్స్ లెంట్ గా చేశారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. హీరోయిన్ మాళవిక చాలా స్ట్రాంగ్ రోల్ చేసింది. తనకి గుర్తుండిపోయే క్యారెక్టర్ అవుతుంది. సునీల్ గారు ఫుల్ లెంత్ రోల్ లో కం కనిపిస్తారు. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అర్జున్, లక్కీ లక్ష్మణ్.. అందరికీ పేరుపేరున థాంక్స్. సూపర్ స్టార్ ఫ్యాన్స్ కాకపోయినా ఫ్రెండ్స్ తో మాట్లాడుతున్నప్పుడు మా హీరోకి కూడా ఇలాంటి పడితే బావుటుందని ఫీలౌతారు. హరోం హర అలాంటి సినిమా అవుతుంది. జూన్ 14 హరోం హర ప్లీజ్ డూ వాచ్' అన్నారు.

విశ్వం నుంచి గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్

మాచో స్టార్ గోపీచంద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తన లేటెస్ట్ మూవీ 'విశ్వం' మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. షేడ్స్, క్యాప్ తో, ట్రెండీ అవుట్ ఫిట్స్ ధరించి, స్పోర్ట్స్ బైక్‌ను నడుపుతున్న గోపీచంద్ పోస్టర్‌లో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. దర్శకుడు శ్రీను వైట్ల తన హీరోలను స్టైలిష్ బెస్ట్ అవతార్‌లలో ప్రజెంట్ చేయడంలో స్పెషలిస్ట్, విశ్వం కోసం మేకోవర్ అయిన గోపీచంద్ పోస్టర్‌లో లైట్ గడ్డంతో అల్మామోడిష్‌గా కనిపించారు. మేకర్స్ ఫస్ట్ స్ట్రైక్ వీడియోతో ఈద్ సందర్భంగా మాస్ ఫీస్ట్ ని అందించారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనువైట్ల పలు బ్లాక్ బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. ఈ సినిమాలో హీరోయిన్, ఇతర వివరాలు త్వరలో తెలియజేయనున్నారు మేకర్స్.

హీరో విశ్వక్ సేన్ చేతుల మీదగా విడుదలైన పద్మవ్యూహంలో చక్రధారి మూవీ ట్రైలర్

వీసీ క్రియేషన్స్ బ్యానర్ పై కే. ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం పద్మహ్యూహంలో చక్రధారి. ప్రవీణ్‌రాజ్‌కుమార్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ చేతులమీదుగా రిలీజైన ఈ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తుంది. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్‌గా సినిమా ఉండబోతుందని పేర్కొన్నారు. ట్రైలర్ చాలా బాగుందని ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పడే విధంగా ఉందని తెలిపారు. సినిమా నిర్మించి విడుదల చేయడం అనేది ఓ సాహసమని ఆ విషయంలో చిత్ర నిర్మాత కే. ఓ. రామరాజు విజయం సాధించారు అని, సినిమా కూడా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు. చిత్రంలో నటించిన హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్, హీరోయిన్స్ శశికా టిక్కో, అశురెడ్డి లకు ప్రత్యేక విషెస్ చెప్పారు. అలాగే చిత్రంలో నటించిన మిగితా నటీనటులకు, టెక్నిషియన్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. జూన్ 21న ప్రేక్షకుల ముందుకు వస్తున్న పద్మవ్యూహంలో చక్రధారి సినిమాను ప్రేక్షకులు ఆదరించి, విజయవంతం చేయాలని కోరారు. ట్రైలర్ లో చూపించినట్లు ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయిన వ్యక్తి అదే ధ్యాసలో ఉంటూ వేదన పడుతాడని, దాని నుంచి ఎలా బయటపడ్డాడు అనేదాన్ని.. ఎంతో ఆసక్తితో అన్ని హంగులు సమపాలల్లో ఉండేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ లవ్ ఎంటర్ టైనర్ జూన్ 21న ఘనంగా థియేటర్లలో విడుదలకు సిద్ధం అయింది. కచ్చితంగా చిత్రం మంచి విజయం సాధిస్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

యేవమ్ అందర్ని అలరిస్తుంది

దర్శకుడు ప్రకాష్ దంతులూరి

చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి . దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి బుధవారం మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలివి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా నా కెరీర్ ప్రారంభమైంది. ఓ టైమ్‌లో హిందీలో లగాన్, తెలుగులో ఖుషి సినిమాలు నన్ను దర్శకుడిగా మారడానికి ప్రేరణ ఇచ్చాయి. అందుకే యూఎస్‌లో రిజైన్ చేసి ఇండియాకు వచ్చాను. ఆ సమయంలో నేను రాసుకున్న ఓ కథ ప్రియాంక దత్ గారికి వినిపించాను. అశ్వనీదత్ గారు కూడా కథ విని నాకు దర్శకత్వం అవకాశం ఇచ్చారు. నా తొలిసినిమా వైజయంతీ మూవీస్‌లో ఓంశాంతి సినిమా చేశాను. ఈ సినిమా తరువాత నా బిజినెస్‌ల్లో బిజీగా అవ్వడం వల్ల చాలా గ్యాప్ తీసుకున్నాను. కోవిడ్ గ్యాప్‌లో మళ్లీ సినిమా చేయాలని అనిపించింది. అనుకోకుండా నవదీప్‌ను కలవడం ఆసమయంలోనే సీస్పెస్ పెట్టడం, ఆ టైమ్‌లో కలుసుకున్నాను. నవదీప్‌కు కాన్సెప్టు నచ్చి ఈ సినిమాకు నిర్మాతగా మారాడు. యేవమ్ అనేది సంస్కృత పదం, ఇతిహాసాలు, పురాణాలు చెప్పినప్పుడు ఇది ఇలా జరిగింది అని చెప్పడాన్నియేవమ్ అంటారు. ఈ సినిమాలోని పాత్రలు రియల్‌లైఫ్ పాత్రల్లా వుంటాయి. నలుగురు విభిన్నమైన వ్యక్తుల కథ ఇది. వంశీ అన్వేషణ లాంటి థ్రిల్లర్‌ను మనకు తెలిసిన పాత్రలతో చెబితే ఎలా వుంటుంది అనేది యేవమ్.

షణ్ముఖ్ జస్వంత్ తో న్యూ ఒరిజినల్‌ని అనౌన్స్ చేసిన ETV విన్

ట్రెమండస్ సక్సెస్ ని కొనసాగిస్తూ ETV విన్ హైక్వాలిటీ కంటెంట్ రిచ్ ఒరిజినల్ కంటెంట్‌ను రూపొందిస్తోంది. ప్రముఖ యూట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్‌తో ప్లాట్‌ఫారమ్ తన నెక్స్ట్ ఒరిజినల్ ని అనౌన్స్ చేసింది. ఈ న్యూ ప్రాజెక్ట్ ఆడియన్స్ కు ఎంగేజింగ్ ఎంటర్ టైన్మెంట్ ఎక్స్ పీరియన్స్ అందజేస్తుందని ప్రామిస్ చేస్తుంది. యునిక్ స్టోరీ లైన్, షణ్ముఖ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఈ ప్రాజెక్ట్ ఒరిజినల్ కంటెంట్ ETV విన్ లైనప్‌కు ఒక అద్భుతమైన యాడ్ అన్ గా మారడానికి సిద్ధంగా ఉంది. షణ్ముఖ్ కు జోడిగా మలయాళీ హీరోయిన్ అనఘా అజిత్ నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమంతో లాంఛనంగా ప్రారంభమైంది. నటీనటులు, టీమ్ మెంబర్స్, పరిశ్రమలోని సన్నిహితులు లాంచింగ్ ఈవెంట్ కి హాజరయ్యారు. ఈ ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. వివేక్ ఆత్రేయ స్క్రిప్ట్ హ్యాండోవర్ చేయగా, ప్రవీణ్ కాండ్రేగుల క్లాప్ ఇచ్చారు, బెక్కెం వేణుగోపాల్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఫస్ట్ షాట్ కు సుబ్బు కె, అవినాష్ వర్మ గౌరవ దర్శకత్వం వహించారు.

మహారాజ స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా స్పెషల్ గా వుంటుంది

: హీరో విజయ్ సేతుపతి

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్ స్టోన్ మూవీ 'మహారాజ'రిలీజ్ కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్ ఫుల్ రోల్ లో నటించారు. విజయ్ సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యుజ్ బడ్జెట్ తో లావిష్ గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యుజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలోమ్యాసివ్ గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో హీరో విజయ్ సేతుపతి విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. ఈ సినిమా చాలా అద్భుతమైన జర్నీ. 50 సినిమాలు చేశాను. ఈ జర్నీలో దాదాపు 500 వందలకు పైగా కథలు విన్నాను. ఎంతోమందిని కలిశాను. హిట్స్, ఫ్లాప్స్ చూశాను. రిజల్ట్ ఏదైనా అది గొప్ప అనుభవాన్ని ఇచ్చింది. ఇది చాలా వండర్ ఫుల్ జర్నీ. నేను ఇప్పటివరకూ చాలా రకాల సినిమాలు, క్యారెక్టర్స్ చేశాను. మహారాజలో చేసిన క్యారెక్టర్ నా గత సినిమాలకి డిఫరెంట్ గా వుంటుంది. నా క్యారెక్టర్ ఇంట్రోవర్ట్ గా వుంటుంది, అదే సమయంలో యాంగ్రీమ్యాన్ లా వుంటుంది. అదే టైం లో ఫ్యామిలీని ప్రొటెక్ట్ చేసే క్యారెక్టర్. ఈ క్యారెక్టర్ చాలా బ్యాలెన్సింగ్ గా వుంటుంది. మహారాజ కథ చాలా ఇంట్రస్టింగా వుంటుంది. 50వ సినిమా గా ఈ కథ బావుంటుందని అనౌన్స్ చేయడం జరిగింది. అందరికీ నచ్చే కథ ఇది. నితిలన్ చాలా చక్కగా సినిమాని ఎగ్జిక్యూట్ చేశారు. తనకి స్క్రీన్ ప్లే పై చాలా మంచి గ్రిప్ వుంది. స్క్రీన్ ప్లే ఈ సినిమాలో చాలా స్పెషల్ గా వుంటుంది. అందరూ క్యారెక్టర్స్ చాలా బాగా చేశారు. తను ఈ సినిమాని తీర్చిదిద్దిన విధానం చాలా బావుంది. డైరెక్టర్ తో క్యారెక్టర్ గురించి లోతుగా చర్చించడం ఫస్ట్ హోమ్ వర్క్. ఇది చాలా ముఖ్యం. రోల్ ని అర్థం చేసుకోవడం మోస్ట్ ఇంపార్టెంట్. దిని కోసం డైరెక్టర్ తో ఎక్కువ టైం స్పెండ్ చేస్తుంటాను. సుధన్ సర్ తో ఇది నా థర్డ్ ఫిల్మ్. ఆయన చాలా పాషన్ వున్న నిర్మాత. మంచి కథలు చేయడానికి ఇష్టపడతారు. చాలా సెన్సిబుల్ ప్రొడ్యూసర్. ఆయనతో మరో సినిమా చేయబోతున్నాను.

డాక్టర్ అని అరిచిన.. కృతి కర్బందా

తెలుగులో సక్సెస్ కోసం ప్రయత్నించిన ఉత్తరాది భామల్లో ఒకరు కృతి కర్బందా అక్కినేని సుమంత్‌తో కలిసి బోణీ.సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది. పవన్ కల్యాణ్ నటించిన తీన్మార్ సినిమాలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్‌లో మెరిసిన ఈ భామ ఇండస్ట్రీలో తన 15 ఏండ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఓ భావోద్వేగ సందేశాన్ని అందరితో షేర్ చేసుకుంది. కెరీర్ తొలినాళ్లలో మరిచిపోలేని ఘటనను ఒకటి అభిమానులు, మూవీ లవర్స్‌తో షేర్ చేసుకుంది. నా టీనేజ్ నుండి మా అమ్మతో కలిసి షాపు నడిపేదాన్ని. షాపింగ్ చేయడం, డిజైన్ చేయడం, దుస్తుల ఎంపిక లాంటి వాటికి మేము చాలా సమయం కేటాయించేవాళ్లం. అయితే నా కన్నడ చిత్రం గూగ్లీ రిలీజైన కొన్ని రోజుల తర్వాత నేను ఎప్పటిలాగే షాపులోకి వచ్చాను. అప్పడంతా బాగానే ఉంది. కానీ నేను షాపు నుంచి వెళ్లేటప్పడు వందలాది మంది బయట ఉన్నారని గుర్తించాను. జనాలు చుట్టూ నిలబడి నా వైపు చూస్తూ.. డాక్టర్ అని అరుస్తున్నారు. నా కళ్లను, చెవులను నేనే నమ్మలేకపోయాను. నేను చాలా పొంగిపోయా. మా నాన్న చేయి పట్టుకుని పార్కింగ్‌కి వెళ్దాం నాన్న.. మనం బయలుదేరాలని చెప్పాను. నా ప్రయాణం టీనేజర్ నుంచి యాక్టర్‌గా, స్టార్‌గా చాలా త్వరగా జరిగిపోయింది. దీంతో నేను రెప్ప వేసేందుకు భయపడ్డా. ఆ తర్వాత నా జీవితం మారిపోయిందంటూ సుదీర్ఘ సందేశాన్ని రాసుకొచ్చింది కృతి కర్బందా. ఈ బ్యూటీ ప్రస్తుతం రెండు హిందీ సినిమాల్లో నటిస్తోంది. వీటిలో ఒకటి షూటింగ్ పూర్తి చేసుకోగా.. మరొకటి చిత్రీకరణ దశలో ఉంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.